
కథ

# మగనారి

సి. హెచ్. కామేశ్వరి





"అమ్మా!"–

**కొడుకు పిలుపు విని కూర తిరగమాత వేస్తున్న సుశీల తలతిప్పి చూసింది. తల్లితో గుసగుసగా "నాన్న ఫ్రెండు సోంబాబు వచ్చాడు" అన్నాడు రఘు.**

అది విన్న సుశీల మొహం వివర్ణమైంది. తల్లి బాధ అర్థమయిన వాడిలా–

"ప్లీజ్ ఏదో ఒకటి చెప్పి పంపించేయమ్మా! మళ్ళీ పెదనాన్న వస్తే బావుండదు" అవంటున్న కొడుకు మాటలకు దీర్ఘం గా నిట్టూర్చి–

"మీ నాన్న ఊరంతా అప్పులు చేసి మొహం చాటేస్తాడు. ఆ వచ్చిన వారందరికీ సమాధానం చెప్పలేక ఛస్తున్నాను. ఈ కొంప ఎప్పటికి బాగు పడుతుందో! ఈ బాధల నుంచి విముక్తి ఎప్పుడో!" అంటున్న తల్లిని జాలిగా చూసి–

"తప్పదు మరి" అంటూ లోపలి గదిలోకి వెళ్ళి పోయాడు రఘు.

మొహానికి చిరునవ్వుని అతికించుకుని హాలులో కూర్చున్న సోంబాబుని చూసి–

"బాగున్నారా అన్నయ్య గారూ!" అని పలకరిం చింది. ఆమె పలకరింపు వినగానే–

"ఏం బాగుంటాము? ఇలా మాటిమాటికీ మీ ఇళ్ళ చుట్టూ తిరిగి తిరిగి ఛస్తున్నాము. అవ సరమైనప్పుడు కాళ్ళా వేళ్ళా పడటం, అప్పులు తీసుకోవటం వరకు మీ పని! ఆ పైన మా చావు మేము చావాలి" అక్కసుగా అంటున్న సోంబాబు మాటలకి–

"ఏదో మా టైమ్ బాగో లేదు. అనుకున్నదేదీ జరగటం లేదు. అందుకే మిమ్మల్ని ఇబ్బంది పెట్ట వలసి వస్తోంది" అని సంజాయిషీ చెప్పబోతున్న ఆమె మాటలకి అడ్డు వస్తూ–

"చాలు చాల్లేమ్మా! టైమ్ బాగోలేదన్న మాట ఎన్ని సార్లు వినాలి? మీ పిల్లల చదువులకీ, మీ జల్సాలకీ టైము బాగుంటుంది. మా డబ్బులు ఇవ్వడానికే టైము అడ్డొస్తూ వుంటుంది. డబ్బు తీసుకున్న పెద్ద మనిషి పత్తా వుండడు. రమ్మంటాడు..ఇంట్లో వుండడు. ఫోన్ చేయడు. తనురాడు. ఇంక మాకేం నమ్మకం వుంటుంది? ఏదో బ్యాంకు లోను తీసుకుంటానని అన్నాడు. ఈ రోజు రమ్మన్నాడు. ఏదీ! నా టైమంతా వేస్ట్! బండికి పెట్రోల్ క్షవరం కూడా నాకే. ఎలాగైనా సరే! నా డబ్బు నాక్కావాలి! ఇచ్చేవ రకూ నేను వెళ్ళను" అని మొండిగా అంటున్న సోంబాబు మాటలకి పిల్లలంతా బిక్కచచ్చిపోతే సుశీలకి రోషంతో దుఃఖం ముంచుకొచ్చింది.

బలవంతాన దుఃఖాన్ని అదిమిపట్టుకుని–

"చూడండీ! మా ఆయన మీకేం చెప్పారో నాకు తెలీదు. ఆయన క్యాంప్‌కి వెళ్ళారు. కావాలంటే అక్కడి అడ్రస్ ఇస్తాను వెళ్ళండి. వెళ్ళినా మీకు నయాపైసా కూడా ఆయన ఇవ్వలేడు. ఆ సంగతి నాకు తెలుసు. మీరేమో బ్యాంకు లోన్ అని, అదనీ, ఇదనీ అంటున్నారు. అటువంటి లోన్లు ఏదైనా ష్యూరిటీ చూపిస్తే కాని ఇవ్వరని తెలుసుకదా! మా దగ్గర ష్యూరిటీ ఇవ్వటానికి స్థిర, చరాస్తులు ఏవీ లేవు. బిజినెస్‌లో దెబ్బతిని అందరి దగ్గరా అప్పులు చేసిన వారికి ఎవరిస్తారు ష్యూరిటీ? ఎవరూ ఇవ్వరు. అటువంటప్పుడు లోను వచ్చేదెప్పుడు? బాకీలు తీర్చేదెప్పుడు? కూర్చుంటే కూర్చోండి! మా ఇంటి సంగతి తెలిసినదాన్ని కాబట్టి చెబుతున్నాను. 'ఆపైన మీ ఇష్టం!" ఖండితంగా చెప్పేసింది సుశీల.

సుశీల వాక్ప్రవాహానికి తెల్లబోయి–

"మరి నా అప్పు ఎలా తీరుస్తాడు? మీ ఆయని స్తాడని ఎంతో ఆశతో వచ్చాను. కాస్త నువ్వయినా ఏదయినా చేయమ్మా! నువ్వు కూడా ఉద్యోగం చేస్తున్నావు కదా! అదేదో నువ్వే సర్దవచ్చు కదా!" అని మళ్ళీ మొదలెట్టిన సోంబాబు మాటలకి సహనం అడుగంటి–

"మా ఆయన అప్పులకీ, నాకూ ఏం సంబంధం

లేదండీ! ఆయన చేస్తున్నది ప్రైవేటు ఉద్యోగం. జీతాలు సరిగ్గా ఇవ్వరు. నా జీతంతోనే వీళ్ళందర్నీ పోషిస్తున్నాను. మాకు కూడా ప్రాణం విసుగెత్తి పోతోంది. మీ లాంటి అప్పలవాళ్ళు మరో పదిమంది వున్నారు! పిల్లలకి పరీక్షలు అయ్యేవరకే మేము కలిసుండేది. ఈ ఏప్రిల్‌లో మా పిల్లలతో పుట్టింటికి పోతున్నాను. మీరు మీ అప్పని ఎలా రాబట్టుకుంటారో! ఆయన ఎలా ఇస్తారో! మీ ఇష్టం" అని వెంటనే–

"ఓ పని చేయండి అన్నయ్యగారూ!"అంది.

ఏమిటమ్మా! అన్నాడు సోంబాబు ఆశగా, ఏ నగో, నట్రానో ఇస్తుందేమోనని.

అతని ఊహని పసిగట్టిన సుశీల మనసులో నవ్వుకుంటూ పైకి తీవ్రంగా–

"మా ఆయనకి నికరాదాయం గల ఉద్యోగం ఏదయినా వచ్చేవరకూ ఆగండి. లేదా ఆయన్ని మీ ఇంటికి తీసుకుపోండి" అంది.

పక్కలో బాంబు పడినట్టు ఉలిక్కిపడ్డారు వింటున్న వారందరూ! ముందుగా తేరుకున్న సోంబాబు కొంచెం కోపంగా–

"ఏమిటమ్మా నువ్వనేది? మీ ఆయనని పట్టుకెళ్ళి నేనేం చేసుకోవాలి? అతనేమైనా బీరువానా? టీవీనా?" అన్నాడు.

"మరేం చేస్తాము? ఆయనకా ఆదాయం లేదు. మీరు డబ్బు అవసరం అంటున్నారు. అందుకనే చెపుతున్నాను. నా పిల్లల్ని నేను పోషించుకుంటాను. మీరు మా ఆయన్ని తీసుకెళ్ళి మీ బిజినెస్‌లోనో, ఇంటిలోనో ఏదైనా పని ఇవ్వండి. మీ అప్పు తీరిపోయింది అనుకున్నాక పంపించేయండి" అంది నిదానంగా ఒక్కోమాటా ఒత్తి పలుకుతూ.

ఆమె మాటలు విన్న పిల్లలు లోపల గదుల్లో నవ్వు ఆపుకోలేక ఛస్తే సోంబాబుకి గొంతు పెగల్లేదు.

"ఛీ! అదేంటమ్మా!" అన్నాడు.

"మరంతేనండి. ఇంతకంటే నేనేం చెప్పలేను. ఏదో అన్నయ్య గారు కదా! అన్న చనువుతో సలహా చెప్పాను. కావాలంటే ఈ విషయం కాయితం మీద కూడా రాస్తాను. అయ్యో! మాటల్లో పడి కాఫీ కూడా ఇవ్వలేదు మీకు, ఉండండి" అంటూ ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి తెచ్చిచ్చింది. నీళ్ళు నములుతూ ఆ కాఫీ అందుకుని గబగబా తాగి–

"సరేనమ్మా! వాడొస్తే నేను వచ్చి వెళ్ళానని చెప్పు, నన్ను కలవమని చెప్పు" అంటూ ఎవరో తరుముతున్నట్టు వెళ్ళిపోతున్న సోంబాబుని చూస్తే నవ్వూ, జాలీ రెండూ కలిగాయి సుశీలకి.

తలుపేసి లోపలికి వచ్చిన సుశీలకి పిల్లలు, పక్కన తన భర్త అప్పల అప్పారావు లాంటి రామం కన్పించేసరికి తెల్లబోయింది.

"అదేమిటి? మీరెప్పుడొచ్చారు?" అంది విస్తుబోతూ.

ఆ ప్రశ్నకి బదులుగా–

## రాణీముఖర్జీ వయ్యారాలు

వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం అనే కళని బాగానే వంట బట్టించుకుంది రాణీముఖర్జీ. ఏ హీరోతోనైనా ఒక సినిమాలో బుక్ అయ్యిందంటే అంతే ఆ హీరోతో పార్టీలూ, తిరుగుళ్లూ జమాయించి అదరగొట్టేసి మళ్లీ ఇంకో సినిమా పట్టేస్తోంది రాణీముఖర్జీ. మొత్తానికి బ్రతక నేర్చిన రకం కాదూ!



"నాన్న ఇందాకే వచ్చారు. సోంబాబు అంకుల్ వస్తే లేరని చెప్పమన్నారు. గదిలో పడుకున్నారు" పాఠంలా వల్లించాడు పెద్దాడు.

కోపంగా ఏదో అనబోయిన సుశీలని నవ్వుతూ చూస్తూ–

"ఏమి అదరగొట్టావు తల్లీ! దెబ్బకి సోంబాబు అంకుల్ మన ఇంటి అడ్రస్ మరచిపోతాడు" అని జోకేసింది కూతురు.

ఆమాటకి అందరికీ నవ్వొచ్చింది ఒక్క సుశీలకు తప్ప. పైపెచ్చు ఏదో గిల్టీగా అన్పించింది.

'ఇంటికో అప్పల అప్పారావుంటే ప్రతి ఇల్లాలూ 'మగనారి' కావాల్సిందే! సమస్యలతో, అప్పలతో పోరాడాల్సిందే!' అని మనసులో అనుకుని, భర్త వైపు చురుగ్గా చూసింది. ఆ చూపులో బరువుకి రామం తల వంగింది. మనసు కుంగింది.


రూ. 2,50,000/-లు విలువగల బహుమతులను గెలుపొందండి

| | | |
|---|---|---|
| 9 | | |
| | 10 | |
| | | 11 |

ప్రత్యేక బహుమతి:
హీరో హోండా మోటార్ సైకిల్ (లేదా) చేతక్ స్కూటర్ (లేదా) కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకము ద్వారా కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్

పోస్ట్‌కార్డ్/ ఇన్‌లాండ్ లెటర్/ ఎన్వలప్‌పై ఉదాహరణలోవలె 9 ఖాళీ గడులను గీయండి. 2 నుండి 14 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 30 వచ్చేలా చూడండి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 20 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్‌చైన్ బహూకరించబడును.

JAPAN PRODUCT SALES (F24)
POST BOX NO: 9328,
DELHI - 110 092